క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాక

చౌటుప్పల్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్‌కు రానున్నట్లు కాంగ్రెస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా వస్తున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలకడానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరుకావాలని కోరారు. లక్కారంలోని క్యాంపు కార్యాయంలో ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారని తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 5 లక్షల నుంచి రూ. 10లక్షలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో ప్రజా దర్బార్ నిర్వహించాలి

మోత్కూరు : మండల కేంద్రాల్లో ప్రతి వారం ప్రజా దర్బార్‌ను నిర్వహించాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గూడె మధుసూదన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలాల్లో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లయితే సచివాలయంలో జరిగే ప్రజా దర్బార్‌పై ఒత్తిడి తగ్గుతుందన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

భువనగిరి : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని శనివారం భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు. ఆయనను కలిసిన వారిలో నాగయ్య, శ్రీనివాస్,సత్యనారాయణ, స్వామి,శ్రీనివాస్, ఐలయ్య, పాండు పాల్గొన్నారు. బీడీఎఫ్ టీం సభ్యులు మెరుగు మధు, అశోక్‌లు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి సన్మానించారు. సీఎం రేవంత్‌రెడ్డిని, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ పిన్నింటి స్టాన్లీ కలిశారు.
భువనగిరిటౌన్ : రావి నారాయణ రెడ్డి సేవా సంస్థ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసు, రావి సుకేశ్ రెడ్డి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.
భువనగిరి రూరల్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శనివారం భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నుచ్చు నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, స్వామి చిన్నం శ్రీనివాస్ బాల్ద ఐలయ్య, మచ్చ పాండు, అదేవిధంగా బండసోమారం సర్పంచ్ నానం పద్మ, మాజీ జెడ్పీటీసీ గుండేటి విజయ, కృష్ణ, ఐలయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్ తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిన్నెం లతా రాజు, మాజీ ఎంపీటీసీ మల్లేష్, శ్రీశైలం, గణేష్ పాల్గొన్నారు.
భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని శనివారం మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గూడూరు గోపాల్‌రెడ్డి, నరేశ్‌గౌడ్, అశ్విన్‌రెడ్డి, బాలమైసి రాజు, బాలకృష్ణ, మద్ది రోహన్‌రెడ్డి, శ్రవన్, పాండుగౌడ్ పాల్గొన్నారు.
బీబీనగర్: భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని శనివారం బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గోళి నరెందర్‌రెడ్డి, కాసుల అంజనేయులు, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య పాల్గొన్నారు.
వలిగొండ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు . కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, తుమ్మల యుగంధర్ రెడ్డి, సతీష్, పల్లెర్ల సుధాకర్, కిష్టయ్య పాల్గొన్నారు.
చౌటుప్పల్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రవీందర్, డీసీసీ మాజీ కార్యదర్శులు నల్ల నరేందర్‌రెడ్డి, సత్యం , ఆవుల ఏసు యాదవ్ తదితరులు ఉన్నారు

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



భువనగిరి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



యాదగిరిగుట్ట: సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భువనగిరి : జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేష్, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిట్టల బాలరాజ్, దోనకొండ వనిత,, కాలేరు వినోద్, నాగరాజ్, స్వాతి, సోమయ్య, బీసుకుంట్ల సత్యనారాయణ,ఎండీ మజార్,అతహర్, జంగయ్య,రవీందర్‌రెడ్డి, రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..
పట్టణంలోని బాబు జగ్జీవన్‌రావ్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపేందర్‌గౌడ్, షరీఫ్, బాలు, తేజు, ప్రసాద్, రోహిత్, ఉదయ్, అవినాష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.
భువనగిరి రూరల్ : మండలంలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట స్వామి, కోట మహేందర్, పోచయ్య, కోట గంగయ్య, కోట స్వామి దాస్, శెట్టి సుప్రీమ్ యాదవ్, కోట మల్లికార్జున్, కోట శంకర్, కోట జాంగిర్, కోట రవి, కోట నరసింహ, కోట పరమేష్, కోట కుమారస్వామి, గణేష్, శివకుమార్, నరేష్, కరుణాకర్, సునీల్, నరేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో..
యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, బందారపు బిక్షపతిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల భరత్‌గౌడ్, గుడ్ల వరలక్ష్మీ, సుడుగు జీవన్‌రెడ్డి, పచ్చిమట్ల మనోజ్, నర్సింహ, రాంచందర్, రాము, బాలరాజు, మహేష్ పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్ : మండలవ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వంగపల్లిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం బాలస్వామి, చేపూరి సత్తిరెడ్డి, గాజుల రవి కుమార్, కుండె సిద్దులు, చిన్నం శ్రీశైలం పాల్గొన్నారు.

గుండాలలో..
గుండాల : మండలవ్యాప్తంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రామచంద్రయ్య, యాదగిరి, సీహెచ్.ప్రకాష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దిన్, సిరాజోద్దిన్, సత్తయ్య, రమేష్, సాయి, సోమాచారి, రమేష్, శోభన్‌బాబు, నాగమల్లు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..
మోటకొండూర్: మండల వ్యాప్తంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాటూర్ గ్రామంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపట్ల మదార్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాణి సుబ్రహ్మణ్యం, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్‌రెడ్డి, రఘునాథరాజు, మహేందర్, పాండురంగయ్యగౌడ్, అశోక్, రేగు రమేష్, రామకృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్, బాల్ద సిద్దులు, జెన్నె సిద్దులు, నర్సింగ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్‌లో..
చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బాలు మహేందర్, పబ్బు రాజు, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏ.ఖయ్యూం , గుండు మల్లయ్య, భాస్కర్, సతీష్, రమేష్, లింగస్వామి, భార్గవ్, భీమయ్య, నరసింహ, వెంకటేశం, అచ్చయ్య, శ్రీహరి, స్వామి, వెంకటేష్ ఉన్నారు.

రామన్నపేటలో..
రామన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులకు, పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, సాల్వేరు లింగం, ఎండీ అక్రం , గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, భూపతి నర్సింహ, ఎండీ ఖరీం, గురుకు శివ, గంజి జగదీష్, పున్న వెంకటేశం, మామిడి పెంటయ్య, రమేష్, రామలక్ష్మయ్య, సైదాచారి, శ్రీకాంత్, సాయి, లవనం సాయి, సింగరాజు, బర్ల స్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలంగౌడ్, శేఖర్‌రెడ్డి, అనంతరెడ్డి, సిద్దులు, జన్నాయికోడె నగేష్, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, మల్లేశం, లక్ష్మారెడ్డి, ఉప్పలయ్య, వినోదవెంకట్‌రెడ్డి ఉన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూరులో..
అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఎంపీటీసీ భారతమ్మ, పూలపెల్లి సోమిరెడ్డి, రాచకొండ రమేష్ , జోజి, పాండు , సోమన్న, రమేష్, జహంగీర్, సోమన్న, రాంరెడ్డి, బీరుమల్ల, మధు, మల్లేష్ పాల్గొన్నారు.

ఆలేరులో..
ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్, మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటరాజు, ఎంపీపీ అశోక్, ఎగ్గిడి శ్రీశైలం, విద్యాసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, జైనుద్దీన్, లోకేష్, కర్రె అజయ్, విక్రమ్, సంపత్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

వలిగొండలో..
వలిగొండ : మండలకేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, గుర్రం లక్ష్మా రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ల లలితా శ్రీనివాస్, ఉలిపే మల్లేశం, నాగేశ్వర్, బడుగు సత్యనారాయణ, దానయ్య, కొమురయ్య, దైవాదీనం, కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..
తుర్కపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాయాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాసక్ర్‌నాయక్, ఎంపీటీసీలు ధానవత్ మోహన్‌బాబునాయక్, వనజ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేష్, వెంకటేష్, ఐనాల చైతన్య, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేటలో..
రాజాపేట : మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, మాసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాయకులు సిలివేరు బాలరాజు గౌడ్, రాజిరెడ్డి, రాంజీ నాయక్, విఠల్ నాయక్, చిమ్మి సత్యనారాయణ, రంగ నరేష్, రవీందర్ నాయక్, సురేందర్, కేదారి, లక్ష్మణ్, సుమలత, బాబు, పాండు, కృష్ణ పాల్గొన్నారు.



మోత్కూరులో..

సంస్థాన్ నారాయణపురంలో..
సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, ప్రేమ్‌చందర్‌రెడ్డి, బాలకృష్ణ, భిక్షపతి,లింగస్వామి, నర్సింహ, చంద్రారెడ్డి, శేఖర్, రమేష్‌బాబు, కృష్ణ, బాలు, ముత్యాలు పాల్గొన్నారు.
మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, ఆనందమ్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారంలో..
బొమ్మలరామారం : మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి, ఈదమ్మ, శ్రీహరి నాయక్, నాయకులు మోకు మధు సూదన్ రెడ్డి, చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, మర్రి భగవంత రెడ్డి, ఆగం రెడ్డి పాల్గొన్నారు.

పోచంపల్లిలో..
భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, మోటె రజితరాజు, రమేశ్, తడక గౌరీశంకర్, సృజన, శశికళ, అంకం పాండు రామాంజనేయులు, కుక్క కుమార్ పాల్గొన్నారు.



గుండాల : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం)లో..



రాజాపేటలో..



ఆలేరురూరల్ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అడ్డగూడూరులో..



వలిగొండలో..



సంస్థాన్ నారాయణపురంలో..



మోటకొండూర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



తుర్కపల్లిలో..



యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లిలో..



భువనగిరి రూరల్ : వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఉచిత బస్సు ప్రయాణం.. హర్షణీయం



చౌటుప్పల్ : ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజు



ఆలేరురూరల్ : ఆర్టీసీ బస్సు ఎదుట నినాదాలు చేస్తున్న మహిళా నాయకులు

చౌటుప్పల్ : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం హర్షణీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకాన్ని శనివారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ప్రారంభించారు. చౌటుప్పల్–వలిగొండ బస్సులోని మహిళా ప్రయాణికులకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, నాయకులు ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్య, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కేతరాజు అచ్చయ్య, పాలడుగు వెంకటేష్, రావుల స్వామి, రాచకొండ భార్గవ్, దొనకొండ కృష్ణ, శ్రీనివాస్‌ఉన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
ఆలేరురూరల్ : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు పాము అనిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక బస్టాండ్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చింతలపణి సునీతశ్రీనివాస్‌రెడ్డి, సమంతక, ఎగ్గిడి శ్రీశైలం, శ్రీరాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం
రాజాపేట : కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమమని ఆ పార్టీ మహిళా నాయకురాలు కాలె సుమలత అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకం ప్రారంభించిడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఆర్టీసీ బస్సు ఎదుట నిలబడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలంలోని సుంకిశాలలో గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం యాగశాల ప్రవేశం, గరుడాదివాస హవనం, అలంకార సేవ, ధ్వజా రోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ సేవా సమితి సభ్యులు తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శనివారం అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, పూజారి గప్పగంతపులు నాగరాజు శర్మ, గురు స్వాములు సాదు ఉపేందర్, ఆలయ కమిటి మాజీ చైర్మన్ పోలా శ్రీనివాస్ గుప్తా, దేవరకొండ నర్సింహ చారి, అశోక్, రాజు, దేవేందర్, ప్రభు, విజయ్, దశరథ, బాలరాజ్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం
చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శనివారం బొడ్డుపల్లి మైసయ్య యాదమ్మ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చెరుకు అశోక్, చెవగోని మహేష్, చొల్లేటి మల్లేష్‌చారి, నాగరాజు, మల్లేష్, వంగూరి శ్రీను, చెరుకు రాము, రాజు, తొర్పునూరి నర్సింహ, మేకల అనిల్, గణేష్ పాల్గొన్నారు.



భువనగిరి : మహా పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

మాటూర్‌లో ఉచిత వైద్యశిబిరం

మోటకొండూర్: మండలంలోని మాటూర్ గ్రామంలో తుమ్మల యోజనగాంధీపాపిరెడ్డి జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఏసీపీ శివరాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలిరెడ్డి స్వప్నస్కైలాబ్ రెడ్డి, ఎస్సై తేజంరెడ్డి, యోజనగాంధీ పాపిరెడ్డి, ప్రసూనాప్రభోద్‌రెడ్డి, తేజస్వినికీర్తివర్ధన్‌రెడ్డి, నర్సింగ్ పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ శివరాంరెడ్డి

ఉచిత ప్రయాణంపై మహిళల హర్షం

సంతోషంగా ఉంది



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయడం సంతోషంగా ఉంది. మహిళలు ప్రయాణాలు పెరిగితే సమాజంపట్ల అవగాహనా పెరుగుతుంది. ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయోగ పడుతుంది.
– సుమలత, రామన్నపేట

ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయి



కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఎక్కువగా మహిళలకే ఉపయోగపడే విధంగా ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం సంతోషంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయి. తిరుమలగిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నాను. ఉచిత ప్రయాణంతో సుమారు రూ.200 మిగులుతున్నాయి.
– రేఖ, ప్రయాణికురాలు, మోత్కూరు

ఉచితంగా ప్రయాణం చేశా



తిరుమలగిరి నుంచి మోత్కూరుకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేశాను. బస్సులో ఎలాంటి కార్డు చూపించకుండానే అనుమతించారు. సామాన్య మహిళా ప్రయాణికులకు బస్సు చార్జీలు ఎంతో భారంగా ఉండేవి. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.
– ఎల్లమ్మ, ప్రయాణికురాలు, మోత్కూరు

మహిళలకు ఎంతో ఉపయోగం



ఆర్టీసీ బస్సులో టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణం చేస్తామని ఎప్పుడు అనుకోలేదు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుంది.
– గుర్రం రాధమ్మ, ప్రయాణికురాలు, నేలపట్ల, చౌటుప్పల్

ప్రభుత్వానికి ధన్యవాదాలు



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో మహిళా లోకానికి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా వెళ్లి రావచ్చన్న విషయం తెలిసి చాలా ఆనందపడ్డాను. మహిళలకు డబ్బులు కూడా ఆదా అవుతాయి. ఈ పథకం ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.
– పులకరం లక్ష్మి, ప్రయాణికురాలు, కల్వకుంట్ల, మునుగోడు

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలలో శనివారం బోదాసు యాదయ్య అనారోగ్యానికి గురై మృతిచెందాడు. మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి, ఉపేందర్ రెడ్డిలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గూడూరు వెంకట్ రెడ్డి, కొండే కిష్టయ్య, భిక్షపతి, కుమార్, బాలయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ
రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వరలక్ష్మీ కుటుంబానికి శనివారం సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు జుంపాల గోవర్దన్ పాల్గొన్నారు.

ప్రగతి భవన్‌ను జ్యోతిరావు పూలే భవన్‌గా మార్చడం హర్షణీయం

మోత్కూరు : ప్రగతి భవన్‌ను జ్యోతిరావు పూలే భవన్‌గా మార్చడం హర్షణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్లుగా ముఖ్యమంత్రిగా కొనసాగిన కేసీఆర్ విద్యార్థి, యువజన, నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు.